# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను
వాస్తవ నేస్తం

సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 323 | శుక్రవారం 19 జూలై 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# 'కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం

- రైతు రుణమాఫీకి ప్రాతిపదిక రేషన్ కార్డు కాదు... దొంగమాటలు నమ్మకండి
- రైతు రుణమాఫీలో దేశానికే తెలంగాణ ఆదర్శం కావాలి!
- ఈనెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తాం
- మూడు దశల్లో రుణాల మాఫీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది
- రెండో విడత రుణమాఫీకి రూ.8 వేల కోట్లు అవసరమని అంచనా
- రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేసినట్లు వెల్లడి
- రుణమాఫీకి పాస్ బుక్ మాత్రమే ప్రాతిపదిక అన్న ముఖ్యమంత్రి
- సాంకేతిక లోపం వస్తే బ్యాంకు అధికారులు సహకరిస్తారని వెల్లడి
- కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందన్న సీఎం



హైదరాబాద్

రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని... పాస్ బుక్ మాత్రమే ప్రాతిపదిక అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు రూ.1 లక్ష వరకు రుణమాఫీ నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... కొంతమంది రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక అని అసత్యాలు, అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కానీ రుణమాఫీకి పాస్ బుక్ మాత్రమే కొలబద్ద అన్నారు.

తెలంగాణలో రైతు రుణమాఫీ పథకం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. తొలివిడతలో రూ.లక్ష వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 వేల కోట్లు జమ చేశామని వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ చెక్కులు అందజేశారు. తెలంగాణ సచివాలయంలో గురువారం - మిగతా3లో

## ఈ నెల 23 నుంచి శాసనసభ సమావేశాలు

- 25 లేదా 26న బడ్జెట్..!
- పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం
- ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయం
- యే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై సుదీర్ఘ కసరత్తు



## మరో ప్లాన్‌లో బీజేపీ నేతలు

- రాజకీయాల్లో ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ అతి పెద్ద టాపిక్.
- కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ నేతలు ఆకర్షితులవుతున్నారు.
- మామూలుగా అయితే ఆపరేషన్ కమల్ ప్రారంభించి గ్రౌండ్ ను దున్నేయాల్సిన బీజేపీ సైలెంట్ గా ఉండిపోతోంది.
- రాష్ట్ర స్థాయిలో చేరికలకు ప్రయత్నించే బాధ్యతలు కూడా ఇవ్వకపోవడంతో ప్రయత్నించడం లేదా అన్నది సస్పెన్స్
- భవిష్యత్ మనదేనని చెబుతున్నారు. కానీ ఆ సమావేశాలకు వెళ్లిన వారు కూడా పార్టీ మారిపోవడానికి దారులు వెదుక్కుంటున్నారు

హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ అతి పెద్ద టాపిక్. కాంగ్రెస్ పార్టీ ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ నేతలు ఆకర్షితులవుతున్నారు. మొత్తం రాజకీయం ఈ రెండు పార్టీల మధ్యే సాగుతోంది. కానీ మరో కీలకమైన పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీ ఈ ఆకర్ష్ రాజకీయాల్లోకి రావడం లేదు. మామూలుగా అయితే ఆపరేషన్ కమల్ ప్రారంభించి గ్రౌండ్ ను దున్నేయాల్సిన బీజేపీ సైలెంట్ గా ఉండిపోతోంది. - మిగతా3లో



## అభ్యర్థుల వివరాలు బహిర్గతం కాకుండా చూసుకోవాలి




- నీట్-యూజీపై ఎన్‌టీఏకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు!
- జులై 20 మధ్యాహ్నం 12 గంటల్లోపు నీట్ ఫలితాలు విడుదల చేయండి
- ఫలితాలను అధికారిక ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి ఆదేశం
- ఫలితాలు ప్రకటించాలంటూ ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్ట్ నిర్ణయం

## రైతుబంధు నిధులనే దారి మళ్లించి రుణమాఫీ చేశారు

- రుణమాఫీ పేరిట ప్రభుత్వం తెలంగాణ రైతులను మోసం చేస్తోందని విమర్శ
- రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధులను రుణమాఫీకి మళ్లించారన్న కేటీఆర్
- అర్హులైన వారందరికీ రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్



హైదరాబాద్

రైతుబంధు నిధులనే దారి మళ్లించి రుణమాఫీ చేశారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు చేశారు. గురువారం ఆయన ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై మండిపడ్డారు. రుణమాఫీ పేరిట రేవంత్ ప్రభుత్వం మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందన్నారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచి రూ.7 వేల కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారన్నారు. రైతుబంధు డబ్బుల నుంచి కొంత విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారని - మిగతా3లో



## భారత్ కోసం.. 'పాక్ ఆర్మీ' ఉగ్రవాద శిక్షణ

- ఉగ్రవాద కార్యకలాపాలు మరింతగా ప్రోత్సహించే విధంగా పొరుగునున్న దాయాది దేశం పాకిస్థాన్ వ్యవహారం
- పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని కోట్లి ప్రాంతంలో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు ఏర్పాటు
- ఈ శిబిరాల్లో యువతకు పాకిస్థాన్ ఆర్మీ స్వయంగా శిక్షణ
- భారత్‌లో ప్రవేశించేందుకు జమ్మూ డివిజన్‌లోని పర్వత ప్రాంతం అత్యంత అనువైనదని చొరబాటుదారుల విశ్వాసం

## ఈ నిధులను రుణమాఫీకే వినియోగించాలి

- ఇతర అప్పులకు జమ చేయవద్దు: భట్టివిక్రమార్క
- ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని బ్యాంకర్లకు సూచన
- రూ.2 లక్షలకు పైగా రుణం ఉంటే ఆపై మొత్తాన్ని రికవరీ చేసుకోవాలని సూచన
- ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేశామన్న ఉపముఖ్యమంత్రి



హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను రుణమాఫీకే వినియోగించాలని, ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయవద్దని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో కలిసి ఆయన బ్యాంకర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతు రుణమాఫీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31 వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు. ఆగస్ట్ నెల రాకముందే రుణమాఫీ కింద రూ.31 వేల కోట్లను విడుదల చేస్తామన్నారు. ఈరోజు 11 లక్షలకు పైగా రైతులకు రూ.6 వేల కోట్లు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెలలోనె రెండో దఫా రూ.1.50 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు. ఆ తర్వాత రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగతా - మిగతా3లో

# కర్ణాటక యూ టర్న్‌... ప్రైవేట్ జాబ్ కోటా బిల్లు నిలిపివేత

**బెంగళూరు :** కర్ణాటకలోని ప్రైవేట్ కంపెనీలు స్థానిక కన్నడిగులకు రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర కేబినెట్ ఆమెదించిన బిల్లును గురువారం అసెంబ్లీలో తీర్మానానికి పెట్టే ముందు.. ఆ బిల్లు పట్ల కంపెనీల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకడుగు వేసింది. ప్రైవేట్ జాబ్ కోటా బిల్లును తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని.. దీనిపై పూర్తిగా మరోసారి అధ్యయనం చేశాక.. ముందకెళ్తామని ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ ప్రకటించారు.



గత సోమవారం రాష్ట్ర కేబినెట్ స్థానికులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలనే అంశంపై నిర్ణయం తీసుకుంది. స్థానికులకు ప్రైవేట్ కంపెనీల ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించేందుకు 'ది కర్ణాటక స్టేట్ ఎంప్లాయ్ మెంట్ ఆఫ్ లోకల్ కేండిడేట్స్ ఇన్ ది ఇండస్ట్రీస్, ఫ్యాక్టరీస్ అండ్ అదర్ ఎస్టాబ్లిష్మెంట్స్ బిల్ 2024 రూపొందించారు. ఈ బిల్లును కర్ణాటక కేబినెట్ ఆమోదించి.. గురువారం జరుగునున్న అసెంబ్లీ సమావేశంలో తీర్మానం చేయాలని సిద్ధరామయ్య ప్రభుత్వం భావించింది. ఈ బిల్లు చట్ట రూపం దాల్చితే.. . స్థానికులు అంటే కన్నడ భాష మాట్లాడే కన్నడిగులకు ప్రైవేటు కంపెనీల్లో 70 శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించడం తప్పనిసరిగా మారుతుంది. కర్ణాటక ఉద్యోగ రిజర్వేషన్ బిల్లు 2024 ప్రకారం.. రాష్ట్రంలో ఓ వ్యక్తి 15 ఏళ్లకు పైగా నివసిస్తూ ఉండాలి. ఆ వ్యక్తి కన్నడ భాష అనర్గళంగా మాట్లాడం, వ్రాయడం తెలిసి ఉండాలి. పదో తరగతిలో అతను కన్నడ భాష చదివి ఉండాలి. లేదా ప్రభుత్వం పెట్టే కన్నడ భాష పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి. ఈ ఉద్యోగ రిజర్వేషన్ బిల్లు నియమాల ప్రకారం.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16ను అనుసరించి ప్రైవేటు సంస్థల్లో 50 శాతం మేనేజ్ మెంట్ జాబ్స్, 70 శాతం ఇతర ఉద్యోగాల్లో కన్నడిగులకు రిజర్వేషన్ కల్పించాలి. కేటగిరి -సి, కేటగిరి ? డి లో వంద శాతం కన్నడిగులకే ఉద్యోగాలు కల్పించాలి. ఈ చట్టాన్ని ప్రైవేటు కంపెనీలు మూడు సంవత్సరాల లోపు అమలు పరచాలి. ఉద్యోగాల కోసం అర్హులైన కన్నడిగులు లభించకపోతే.. స్థానికులకు శిక్షణ ఇవ్వాలి. లేకుంటే కనీసం 25 శాతం కన్నడిగు మేనేజ్ మెంట్ పదవుల్లో, 50 శాతం ఇతర ఉద్యోగాల్లో సంస్థలో పనిచేస్తూ ఉండాలి.

ఈ నియమాలను ఉల్లంఘిస్తే.. కంపెనీలకు లేబర్ డిపార్ట్ మెంట్ రూ.10000 నుంచి రూ.25000 వరకు ఫైన్ విధించి.. తదుపరి గడువు ఇస్తుంది. ఒకవేళ ఆ తరువాత కూడా ప్రైవేట్ కంపెనీలు నియమాలు పాఠించకపోతే రోజుకు రూ.100 రూపాయలు ఫైన్ కట్టాలి. కానీ ఈ బిల్లుకు వ్యతిరేకంగా కర్ణాటకలో ప్రైవేట్ కంపెనీలు తీవ్రంగా స్పందించాయి. ముఖ్యంగా సాఫ్ట్ వేర్ కంపెనీల సంఘం నాస్కామ్ ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఒక ప్రకటన చేసింది. "కర్ణాటక ప్రభుత్వం స్థానికులకు ప్రైవేట్ కంపెనీల్లో రిజర్వేషన్న కల్పించడానికి తీసుకురానున్న చట్టం అమలైతే తీవ్ర పరిణామాలుంటాయి. అందుకే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ బిల్లులోని అంశాల వల్ల రాష్ట్ర అభివృద్ధి ప్రమాదంలో పడే అవకాశం ఉంది, కంపెనీలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లేందుకు ప్రయత్నిస్తాయి.. పైగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని చూస్తున్న అంతర్జాతీయ కంపెనీలు కూడా వెనుకడగు వేసే ప్రమాదముంది." అని నాస్కామ్ అధికారంగా ప్రకటనలో పేర్కొంది. ఈ ప్రకటన తరువాత ఉపముఖ్యమంత్రి కంపెనీలకు అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. కానీ కంపెనీలు సంతృప్తి చెందకపోవడంతో ఆయన ప్రైవేట్ జాబ్ కోటా బిల్లును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

# అభ్యర్థుల వివరాలు బహిర్గతం కాకుండా చూసుకోవాలి

నీట్-యూజీ 2024 ప్రశ్నాపత్రాల లీక్, పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు సాధించిన మార్కులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. అయితే, విద్యార్థుల గుర్తింపును గోప్యంగా ఉంచాలని సూచించింది. విద్యార్థుల గుర్తింపును గోప్యంగా ఉంచాలని.. పరీక్షా కేంద్రం, నగరాల వారీగా ఫలితాలను వెల్లడించాలని చెప్పింది. కేసు విచారణను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్షలపై దాఖలైన పిటిషన్లపై సీజేఐ చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగలమని స్పష్టం చేసింది. పిటిషనర్లకు వచ్చిన కనీస మార్కులపై సమాచారం ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించింది. సొలిసిటర్ జనరల్ వెల్లడించిన వివరాల ప్రకారం.. 131 మంది విద్యార్థులు మాత్రమే రీటెస్ట్ కోరుతున్నారని.. సామాజిక పరిణామాల దృష్ట్యా నీట్ పరీక్షకు సంబంధించిన పిటిషన్ల విచారణకు తాము ప్రాధాన్యం ఇస్తామని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో కోర్టు నుంచి చివరకు ఎలాంటి తీర్పు వస్తుందోనని లక్షలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. పిటిషనర్లు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నుంచి మరింత సమాచారాన్ని అడిగారు. మెడికల్ సీట్లు ఎన్ని ఉన్నాయి? పిటిషన్లు వేసిన విద్యార్థులు పొందిన కనీస మార్కులు ఎన్ని? అసలు ఎంతమంది విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు? అంటూ సీజేఐ ప్రశ్నించారు. పరీక్ష రాసిన 23లక్షల మందిలో లక్ష మంది మాత్రమే వైద్య కళాశాలల్లో ప్రవేశం పొందుతారని.. విస్తృతస్థాయిలో పేపర్ లీక్ జరిగిందని తేలితే రీ టెస్ట్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం సీబీఐ విచారణ జరుగుతుందోని.. దర్యాప్తు సంస్థ వెల్లడించిన వివరాలు బయటపెడితే దర్యాప్తుపై ప్రభావం పడుతుందని అభిప్రాయపడ్డారు.




ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా విద్యార్థుల అందరి ఫలితాలను విడుదల చేయాలంటూ ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై సీనియర్ న్యాయవాది నరేంద్ర హుడా వాదనలు వినిపించారు. ఫలితాలను ప్రకటించాలని కోరారు. అయితే ఫలితాలను విడుదల చేస్తే విద్యార్థుల వ్యక్తిగత వివరాలు బయటపడతాయని సొలిసిటర్ జనరల్ వాదించారు. దీనిపై సీజేఐ చంద్రచూడ్ స్పందిస్తూ.. పరీక్ష కేంద్రాల వారీగా డమ్మీ రోల్ నంబర్లతో ఎందుకు ప్రకటించకూడదని ప్రశ్నించారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్ట్ నీట్-యూజీ 2024లో విద్యార్థులు సాధించిన మార్కులను ప్రకటించాలని స్పష్టం చేసింది. ఇదే సమయంలో విద్యార్థుల గుర్తింపు బహిర్గతం కాకుండా జాగ్రత్త పడాలని పేర్కొంది. పాట్నా, హజారీబాగ్‌లలో లీకేజీ జరిగినట్టు ఒప్పుకున్నారని, అయితే ఈ లీకేజీ ఆ కేంద్రాలకే పరిమితమైందా? లేదా ఇంకా వ్యాపించిందా? అనే నిర్ధారణ కావాల్సి ఉందని డీవై చంద్రచూడ్ అన్నారు. ఫలితాలు ప్రకటించకపోవడంతో విద్యార్థులు నిశ్చేష్టులు అయ్యారని వ్యాఖ్యానించారు. అయితే కేంద్రాల వారీగా మార్కులు గమనిద్దామని చంద్రచూడ్ అన్నారు. కాగా నీట్ అవకతవకలపై దాఖలైన తదుపరి పిటిషన్లపై సోమవారం విచారణను కొనసాగించనుంది.

# మళ్లీ తెరిచిన పూరీ జగన్నాథ రత్న భండార్

**భువనేశ్వర్:** ఒడిశాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం పూరీ జగన్నాథుడి రత్న భండార్‌ని ఆదివారం తెరిచిన విషయం విదితమే. అయితే గురువారం మరోసారి ఆలయ అధికారులు రత్న భండార్‌ని తెరిచారు. ఇందులోని ఇంకా కొన్ని విలువైన వస్తువులను తరలించకపోవడంతో మళ్లీ తెరిచినట్లు అధికారులు చెబుతున్నారు. వాటిని తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌కు బదిలీ చేయనున్నారు. ఇవాళ ఉదయం 9:51 గంటలకు పర్యవేక్షక కమిటీ సభ్యులు గుడిలోకి వెళ్లారు. వస్తువులను తరలించడం, పర్యవేక్షించడానికి ఒడిశా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. వీరంతా ఉదయం 9 గంటలకు ఆలయంలోకి ప్రవేశించి పునరావాస ప్రక్రియను ప్రారంభించారు. ఆలయంలోకి ప్రవేశించే ముందు పర్యవేక్షక కమిటీ చైర్మన్, ఒడిశా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బిశ్వనాథ్ రథ్ మీడియాతో మాట్లాడుతూ.. రత్నభాండార్ లోపలి గదిలో భద్రపరిచిన అన్ని విలువైన వస్తువులను తిరిగి తీసుకురావడానికి జగన్నాథుడి ఆశీర్వాదం తీసుకున్నట్లు చెప్పారు. రహస్య గదిని తెరవడంతో అందులోని సంపదను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఆదివారం రహస్య గదిని తెరిచినా అప్పటికే సాయంత్రం కావడంతో సీల్ వేశారు. ఈ క్రమంలో ఆలయంలోకి భక్తులు ప్రవేశాన్ని నిలిపేశారు.



**తరలింపు ప్రక్రియ వీడియో..**

సంప్రదాయ దుస్తులు ధరించిన వ్యక్తులను మాత్రమే ట్రెజరీలోకి అనుమతిస్తున్నామని పూరీ కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ స్వైన్ తెలిపారు. "విలువైన వస్తువుల తరలింపు ఇవాళ పూర్తి కాకపోతే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం పని కొనసాగుతుంది. మొత్తం ప్రక్రియను వీడియో తీస్తున్నాం" అని స్వైన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి ఆలయంలోకి వచ్చే భక్తుల ప్రవేశంపై ఆంక్షలు విధించారు.

**46 ఏళ్ల తర్వాత..**

46 ఏళ్ల తర్వాత పూరీ జగన్నాథ స్వామి ఆలయ రత్న భాండాగారాన్ని ఆదివారం మధ్యాహ్నం 1.28 గంటలకు తెరిచారు. మూడో గదిలోకి 11 మందితో ఉన్న బృందం ప్రవేశించింది. నిధి కోసం ప్రత్యేకంగా సిద్ధం చేసిన పెట్టెలు, తాళం ఓపెన్ కాకుంటే తెరచేందుకు ప్రత్యేకమైన యంత్రాలను తీసుకెళ్లారు.

**తాళం మాయంపై వివాదం..**

2018లో రత్న భాండాగారం తాళం చెవి కనిపించకుండా పోవడం సంచలనం సృష్టించింది. ఈ తాళానికి డూప్లికేట్ మాత్రమే ఉంది. దీనిపై ఎన్నో అనుమానాలు వ్యక్తమయ్యాయి. రాజకీయంగానూ ఈ వ్యవహారం దుమారం రేపింది. జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటై దీనిపై విచారణ చేపట్టింది. అప్పటి నుంచి ఈ తాళం చెవి గురించి చర్చ జరుగుతూనే ఉంది. ఇటీవల ఒడిశా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ తాళం గురించి ప్రస్తావించడంతో ఈ వివాదం తెరపైకి వచ్చింది. 6 సంవత్సరాలుగా తాళం కనిపించకుండా పోయినా నవీన్ పట్నాయక్ సర్కార్ ఏమీ పట్టించుకోలేదని మోదీ విమర్శించారు. తమిళనాడుకి ఈ తాళాన్ని పంపించారంటూ ఆరోపించారు. ఈలోగా ఎన్నికల ఫలితాలు వచ్చి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఆలయంలో సంస్కరణలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. అందులో భాగంగానే రత్న భాండాగారాన్ని తెరిపించింది.

## భారత్ కోసం.. 'పాక్ ఆర్మీ' ఉగ్రవాద శిక్షణ



**ముజఫరాబాద్ :** భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు మరింతగా ప్రొత్సహించే విధంగా పొరుగునున్న దాయాది దేశం పాకిస్థాన్ వ్యవహరిస్తుంది. అందుకోసం పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని కోట్లి ప్రాంతంలో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసింది. ఈ శిబిరాల్లో యువతకు పాకిస్థాన్ ఆర్మీ స్వయంగా శిక్షణ అందిస్తుంది. భారత్‌లోకి ప్రవేశించడంతోపాటు ఉగ్రవాదులుగా అక్కడ ఎలా మసులుకోవాలనే విధంగా వారికి తర్ఫీదు ఇస్తుంది. ఇక ఈ శిక్షణ కోసం ఆర్మీకి చెందిన మాజీ సైనికులతోపాటు కమాండెంట్‌ను వినియోగిస్తున్నట్లు సమాచారం.

**చొరబాట్లకు ఇదే మంచి సమయం...**

వర్షా కాలం కావడంతో జమ్మూ కశ్మీర్ సరిహద్దుల్లోని నదులు, వాగులు పొంగి ప్రవహిస్తుంటాయి. దీంతో ఇదో మంచి అవకాశంగా చొరబాటుదారులు భావిస్తుంటారు. భారత్‌లో ప్రవేశించేందుకు జమ్మూ డివిజన్‌లోని పర్వత ప్రాంతం అత్యంత అనువైనదని చొరబాటుదారులు విశ్వసిస్తారు. తద్వారా భారత్‌లోకి వారు సులువుగా ప్రవేశిస్తారు. అయితే ఆ యా ప్రాంతాల ద్వారా భారత్‌లోకి ప్రవేశిస్తే.. చొరబాటుదారులను కనిపెట్టడం కష్టమని ఓ అభిప్రాయం సైతం పాక్ ఆర్మీలో ఉన్నట్లు సమాచారం. అంతేకాదు.. డ్రోను సైతం ఈ చొరబాటుదార్లను గుర్తించే లేవనే ఓ అంచనాలో సైతం పాక్ భావిస్తుందని తెలుస్తుంది. ఇక పాకిస్తాన్‌లో శిక్షణ పొందిన తన ఉగ్రవాదులు, మాజీ ఎస్ఎస్‌జీ (స్పెషల్ సర్వీస్ గ్రూప్) సభ్యులతోపాటు కిరాయి సైనికులకు చెందిన ఒక్కో గ్రూపుకు రూ. లక్ష నగదు ఇచ్చి భారతదేశానికి పంపుతోంది. అంతేకాదు.. అలా వెళ్లే ఉగ్రవాదులకు ఖరీదైన ఎం4 రైఫిల్స్, చైనాలో తయారైన బులెట్లను ఇచ్చి మరి భారత్‌కు వెళ్లమని ప్రోత్సహిస్తుంది.

ఇక చొరబాటుదారులకు సహాయపడే గైడ్‌లకు సైతం రూ.10 వేల నుంచి రూ. 50 వేల వరకు ప్రొత్సహకంగా చెల్లిస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే తీవ్రవాదులకు సామ్‌సంగ్ ఫోన్లతోపాటు ఐకామ్ రేడియో సెట్లు సైతం అందిస్తుంది. ఇక పాక్ ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడేందుకు అంతర్జాతీయ సరిహద్దులు లేదా ఇతర మార్గాలను సైతం ఉపయోగించుకుంటున్నారు. భారతదేశంలో చొరబడిన ఉగ్రవాదులకు ఆహారంతోపాటు ఇతర అవసరాలకు సహాయం చేసే ఓవర్ గ్రౌండ్ వర్కర్లకు రూ. 5 వేలు నుంచి రూ. 6 వేలు రూపాయిలు అందిస్తుంది.

## అంటరానితనం ప్రోత్సహిస్తోన్న యూపీ సర్కార్

ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం అంటరానితనాన్ని ప్రోత్సహిస్తోందని ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. యూపీ పోలీసులు ముజ్‌ఫర్‌పూర్‌లో కన్వర్ యాత్ర మార్గంలో దారిపొడవునా వీధివెంబడి దుకాణాలు, హోటల్స్ యజమానుల పేర్లను ప్రదర్శించాలని కోరుతున్నారని అన్నారు. ఒక వర్గం లక్ష్యంగా




యోగి ఆదిత్యానాథ్ నేతృత్వంలోని యూపీ సర్కార్ వ్యవహరించడం సరైంది కాదని ఓవైసీ హితవు పలికారు. ఇది రాజ్యాంగంలో అంటరానితనాన్ని ప్రస్తావించే ఆర్టికల్ 17 ఉల్లంఘన కిందకు వస్తుందని, దీన్ని తాము ఖండిస్తున్నామని చెప్పారు. యూపీ ప్రభుత్వం తన చేష్టల ద్వారా అంటరానితనాన్ని ప్రోత్సహించడం అమానుషమని ఆందోళన వ్యక్తం చేశారు. యూపీ సర్కార్ రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. యూపీ ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసినప్పటి నుంచి ముజఫర్‌నగర్‌లోని దుకాణాలన్నింటిలో ముస్లిం ఉద్యోగులను తొలగించారని అన్నారు. మీరు ఒకే ఒక వర్గం కోసం పనిచేస్తారా.. రాజ్యాంగానికి ఇక చోటెక్కడిదని ప్రశ్నించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్‌కు దమ్ముంటే లిఖితపూర్వక ఆదేశాలు జారీచేయాలని ఓవైసీ సవాల్ విసిరారు.

## తుపాకులు, బులెట్లను స్వాధీనం చేసుకున్న బీఎస్ఎఫ్



**జలంధర్ :** పంజాబ్‌లోని భారత్ పాక్ అంతర్జాతీయ సరిహద్దు వద్ద నాలుగు చైనా తుపాకీలు, 50 రౌండ్ల పాకిస్థాన్ బులెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సరిహద్దు భద్రత సిబ్బంది ఉన్నతాధికారులు గురువారం వెల్లడించారు. ఈ రోజు ఉదయం 2.00 గంటలకు తర్న తరణ్ జిల్లాలో కల్సియాన్ గ్రామంలో సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా.. ఇవి లభ్యమైనవని పేర్కొన్నారు. వీటిని డ్రోనుల ద్వారా జార విడిచి ఉంటారని పేర్కొన్నారు. అయితే బలెట్లపై పాకిస్థాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ అని ముద్రించి ఉందన్నారు. భారత భూభాగంలో ఉగ్రవాదానికి పాకిస్థాన్ ప్రేరేపిత మూకలు ప్రణాళికులు రూపొందిస్తుంటాయని.. వారి అరాచకాలను తిప్పికొట్టడంలో బీఎస్ఎఫ్ ఎల్లప్పుడు ముందుంటుందని స్పష్టం చేశారు. తాజాగా సరిహద్దుల్లో సీజ్ చేసిన తుపాకులు, బులెట్లను స్వాధీనం చేసుకోవడం ద్వారా అది తేటతెల్లమైందని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఇక ఇటీవల ఇదే అంతర్జాతీయ సరిహద్దు వద్ద మూడు తుపాకులకు బీఎస్ఎఫ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు గుర్తు చేశారు.

**కేరాన్ సెక్టార్‌లో ఎన్‌కౌంటర్**

ఇక జమ్మూ కశ్మీర్, కుప్వారా జిల్లాలోని వాస్తవాధీన రేఖ సమీపంలో కేరన్ సెక్టార్‌లో గురువారం భద్రతా దళాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పుల చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. ఇరువైపులా హెూరా హెూరీగా కాల్పులు కొనసాగుతున్నాయి. మరోవైపు మూడు రోజుల క్రితమే ఇదే ప్రాంతంలో భద్రతా దళాలకు , ఉగ్రవాదులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు ఉగ్రవాదులు మరణించిన సంగతి తెలిసిందే.

# 'కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం

-మొదటిపేజీ తరువాయి

వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులనుద్దేశించి మాట్లాడారు. ఈనెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తామన్నారు. ఇప్పటికే బ్యాంకులకు ఆర్థికశాఖ నగదు జమ చేసిందని తెలిపారు. మూడు దశల్లో రుణాల మాఫీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. రెండో విడత రుణమాఫీకి రూ.8 వేల కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేసినట్లు వెల్లడించారు. రైతుల ఖాతాల్లో ఆగస్టు 15లోపు నగదు జమ చేస్తామని చెప్పారు. మూడో విడత రుణమాఫీకి రూ.15 వేల కోట్లు అవసరమని అంచనా వేసినట్లు వివరించారు.పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుందని స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ దేశానికి తెలంగాణ మోడల్ ఆదర్శంగా ఉండబోతుందని ఉద్ఘాటించారు. ఎనిమిది నెలల్లో రుణమాఫీ హామీని నెరవేర్చి దేశంలోనే తలెత్తుకునేలా ఉన్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



**'కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం..**

"కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైంది. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రుణమాఫీ పథకం సరిగా అమలు చేయలేదు. రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు రుణమాఫీ చేస్తున్నాం. తొలి విడతలో రూ.లక్ష వరకు ఉన్న రైతుల రుణాలు మాఫీ. తొలి విడత రైతుల ఖాతాల్లో 6,098 కోట్లు జమ చేస్తున్నాం. రైతుల అప్పులు రూ.2 లక్షల వరకు చెల్లిస్తామని హామీ ఇచ్చాం. రెండో విడతలో రూ.లక్షన్నర వరకు రుణాలు మాఫీ చేస్తాం. మూడో విడతలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తాం. మూడు విడతల్లో రూ.31 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తాం. ఆగస్టు 15లోగా రూ.2లక్షల వరకు రైతుల రుణాలు మాఫీ చేస్తాం. రేషన్‌కార్డు ప్రామాణికంగా రుణమాఫీ చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. రుణమాఫీకి ప్రామాణికం పాస్ పుస్తకమే.. రేషన్‌కార్డు కాదు. గత ప్రభుత్వం రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసింది. ప్రతి నెలా రూ.7వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. జీతాలు, పింఛన్ల కోసం రూ.5వేల కోట్లు కేటాయిస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజు డిసెంబర్ 9. తెలంగాణ కల సాకారం చేసిన సోనియా జన్మదినం డిసెంబర్ 9. డిసెంబర్ 9 అనేది మనందరికీ పండుగ రోజు" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ మాట ఇస్తే అది శిలాశాసనని మరోసారి రుజువైందన్నారు. రైతు డిక్లరేషన్‌లో చెప్పినట్లుగా రుణమాఫీ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా... ఎన్ని సవాళ్లు ఎదురైనా రుణమాఫీని అమలు చేస్తున్నామన్నారు. నాడు తెలంగాణ ఇచ్చి సోనియా గాంధీ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారన్నారు. ఇప్పుడు మన ప్రభుత్వం రుణమాఫీ అమలును నెరవేర్చిందన్నారు.

బీఆర్ఎస్ 2014లో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, 2018లోనూ అదే హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కానీ అమలు చేయలేదని విమర్శించారు. కానీ మనం ఎనిమిది నెలల్లో మాటను నిలబెట్టుకున్నామన్నారు. తద్వారా ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామన్నారు. తన జీవితంలో ఇది మరుపురాని రోజు అన్నారు. రైతును రాజును చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. రైతులు తలెత్తుకునేలా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

వరంగల్ సభలో ఇచ్చిన డిక్లరేషన్ మేరకు రైతు రుణాలను మాఫీ చేస్తున్నట్లు చెప్పారు. ఇది తొలి విడత మాఫీ మాత్రమేనని, ఆగస్ట్‌లోగా రూ.2 లక్షల వరకు రుణాలు ఉన్న అన్నీ మాఫీ చేస్తామన్నారు. తాను ఢిల్లీకి వెళ్లి, ఈ నెలాఖరులో వరంగల్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఏ వరంగల్ గడ్డ మీద రుణమాఫీ మాట ఇచ్చామో... ఆ మాట నిలబెట్టుకున్న సందర్భంగా రాహుల్ గాంధీని పిలిచి సభ ఏర్పాటు చేసి సంబరాలు చేసుకుందామన్నారు.

**రాజీనామా అడగం... ఎందుకంటే మీరెలాగు పారిపోతారు**

'రైతులకు రుణమాఫీ చేశామని, అయినా మేం రాజీనామా చేయమని అడగడం లేదు. ఎందుకంటే మీరు ఎలాగూ పారిపోతారని మాకు తెలుసు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును ఉద్దేశించి అన్నారు. రూ.1 లక్ష లోపు రైతు రుణాల మాఫీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... మీలాంటి బూటకపు మాటలు గాంధీ కుటుంబం ఇవ్వదని... ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు.

**11.50 లక్షల రైతుల ఖాతాల్లోకి నిధులు**

ఈరోజు రుణమాఫీ నిధులను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి నేరుగా నిధులు జమ చేసింది. రూ.1 లక్ష వరకు రుణం ఉన్న వారికి నిధులు జమ చేసింది. రైతు ఖాతాల్లోకి రూ.7 వేల కోట్లు జమ చేసింది. ఈ నెలాఖరు లోపు లక్షన్నర రూపాయల వరకు రుణమాఫీ చేయనుంది. ఆగస్ట్ దాటకముందే రూ.2 లక్షల వరకు ప్రభుత్వం రుణమాఫీ చేయనుంది.

# ఈ నిధులను రుణమాఫీకే వినియోగించాలి..

-మొదటిపేజీ తరువాయి

సొమ్మును రికవరీ చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2 లక్షలతో కలిపి మొత్తంగా ఏ రైతూ బ్యాంకులకు అప్పు ఉండకూడదన్నారు.

పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి, తాను రైతు రుణమాఫీ గ్యారెంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తు.చ తప్పకుండా రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నామన్నారు. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర అన్నారు. కార్పొరేట్ బ్యాంకింగ్ చరిత్రలోనూ ఇంతలా ఒకేసారి జరగలేదన్నారు.

రుణమాఫీ నిధులు విడుదల

తెలంగాణ రైతులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారమే రైతు రుణమాఫీని విడుదల చేశారు. ఈరోజు(గురువారం) తెలంగాణ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. లక్ష రూపాయల వరకు రుణాలను మాఫీ చేసినట్లు ప్రకటించారు. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకుంటున్నారు. ఈ నెలాఖరుకు లక్షన్నర రూపాయలు, ఆగస్టు 15 నాటికి 2 లక్షల వరకు రుణాబకాయిలను రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు



చెల్లించేలా ప్రణాళిక చేసింది.

రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

కాగా.. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఫేస్ -1 కింద 18న రైతులకు లక్ష వరకు రుణమాఫీ చేస్తుండటంతో ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులతో కలిసి సంబరాలు చేసుకుంటున్నారు.రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది.

రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకారం కేంద్ర బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలకు ఈ పథకం వర్తించనుంది. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక నోడల్ అధికారిని నియమించగా, ఆ అధికారి నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్‌కు సమన్వ యకర్తగా వ్యహరించనున్నారు. డిసెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

# జంక్షన్‌లో కేసీఆర్

**హైదరాబాద్ :** టైం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా.. ఒకప్పుడు ప్రజాప్రతినిధులకైనా, ప్రజలకైనా కేసీఆర్ దర్శన భాగ్యమే మహా ప్రసాదం అన్నట్లుగా ఉండేది. అపాయింట్ మెంట్ కోసమే గంటల తరబడి వెయిటింగ్. ఒకవేళ ఇచ్చినా నాటి ప్రగతి భవన్ గేటు లోపలికి రావాలని ఎప్పుడు పిలుపు వస్తుందో తెలియదు. .టైం బాగున్నప్పుడు ఏం చేసినా చెల్లుతుంది. మరి అదే బ్యాడ్ టైం వస్తే మాత్రం ఇప్పుడు కేసీఆర్ మాదిరే పరిస్థితి ఉంటుంది. మామూలు బ్యాడ్ టైం కాదిది. కేసీఆర్ చౌరస్తాలో ఎందుకు ఉన్నారు.. ఆరామ్ సే ఫాంహౌజ్ లో ఉన్నారు కదా అనుకోవచ్చు. ఉన్నది ఫాంహౌజ్ లోనే అయినా గులాబీ బాస్ బ్రెయిన్ లో చాలా ఆలోచనలు తిరుగుతున్నాయి. ఎందుకంటే జీవితంలో ఏదైతే కఠిన నిర్ణయాలు తీసుకునే పరిస్థితి రావొద్దో.. సరిగ్గా ఇప్పుడు అదే సిచ్యువేషన్ వచ్చేసింది. తిరుగు లేదు, ఎదురు లేదు అనుకున్న సీన్ నుంచి ఏది ముట్టుకున్నా షాక్ తగిలే పరిస్థితే కనిపిస్తోంది. కానీ ఏదో ఒక నిర్ణయమైతే తీసుకోవాలి. అదేంటంటే.. కూతురు కవితవైపు నిలబడడమా? లేదంటే కొడుకు రాజకీయ భవిష్యత్ కు నష్టం లేకుండా చూసుకోవడమా.. ఈ రెండు ఆప్షన్లలో ఒకటైతే కచ్చితంగా తేల్చుకోవాలి. కానీ అదే తేలడం లేదు. అందుకే కేసీఆర్ ఇప్పుడు చౌరస్తాలో ఉన్నారు.ఏం చేస్తే కేసీఆర్ కు రిలీఫ్ దొరుకుతుంది.. ఎటువైపు నిలిస్తే పరిస్థితి కుదుటపడుతుంది.. ఈ లెక్కలను ఒక్కొక్కటిగా డీకోడ్ చేద్దాం. ఢిల్లీ లిక్కర్ కేసులో కేసీఆర్ కూతురు కవిత అరెస్టై తిహార్ జైలులోనే ఉన్నారు. ఈడీ కేసు కాబట్టి బెయిల్ ఎప్పుడు వస్తుందో చెప్పలేని సిచ్యువేషన్. ఇంకోటి సీబీఐ కేసు కూడా ఎలాగో ఉండనే ఉంది. ఈ కేసులో నిందితులందరిపైనా ఈడీ, సీబీఐ రెండు కేసులు ఉన్నాయి. ఒకదాంట్లో బెయిల్ వచ్చినా ఇంకోదాంట్లో జైలులో ఉండాల్సిన సిచ్యువేషన్. అందుకే తాజాగా ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు ఈడీ కేసులో సుప్రీం కోర్టు కండీషన్లతో కూడిన బెయిల్ ఇచ్చినా సీబీఐ కేసులో మాత్రం జైలులోనే ఉండాల్సిన పరిస్థితి. కవిత విషయంలోనూ భవిష్యత్ లో అదే జరుగుతుంది. సో ఈ కేసు తెగడం, ఒక కొలిక్కి రావడం, నిందితులకు బెయిల్ రావడం అంటే ఏళ్లకేళ్లు పట్టే వ్యవహారంగానే కనిపిస్తోంది. ఎందుకంటే ఢిల్లీ డిప్యూటీ మాజీ సీఎం మనీష్ సిసోడియా ఏడాదిన్నర నుంచి తిహార్ జైలుకే పరిమితం అయ్యారు. కేసీఆర్ కు గల్లీలో బలం లేదు, ఢిల్లీలో బలం లేకుండా పోయింది. మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఒక్కటంటే ఒక్క సీటు కూడా దక్కలేదు. రాజ్యసభలో మాత్రం నలుగురు ఎంపీలు ఉన్నారు. ఇక్కడ మ్యాటర్ ఏంటంటే.. కవితను బయటకు తీసుకురావాలంటే ఢిల్లీ లెవెల్ లో బలమైన లాబీయింగ్ చేయాల్సిందే. ఏదో మమ అన్నట్లు ఉంటే కుదరని పని. అందుకే కేటీఆర్, హరీష్ రావు వారం రోజుల పాటు అక్కడే మకాం వేశారు. ఎవరెవర్ని కలిశారు.. ఏమేం చేశారన్నది అంతా రహస్యంగానే ఉంది. ఆ మీటింగ్స్ అవుట్ కమ్ ఏంటన్నది కూడా బయటకు రావాల్సి ఉంది. కేసీఆర్ దగ్గర ప్రస్తుతానికి కొన్ని అస్త్రాలే మిగిలి ఉన్నాయి. రాష్ట్రంలో ఓవైపు చూస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వరుసగా కాంగ్రెస్ లో చేరుతున్నారు. రేపో మాపో బీఆర్ఎస్ఎల్పీ విలీనం జరిగిపోతుందన్న ప్రచారం



జరుగుతోంది. ఇంకోవైపు చూస్తే బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలను బీజేపీవైపు తరలించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయన్న ప్రచారమైతే బలంగానే వినిపిస్తోంది.ఎమ్మెల్యేలు, ఎంపీల తరలింపు సరే.. ఇప్పుడు కేసీఆర్ ఏం చేయాలో తేల్చుకోలేకపోతున్నారట. ఎందుకంటే కూతురి విడుదల కోసం ప్రయత్నిస్తే పార్టీని పణంగా పెట్టాల్సిందే అంటున్నారు. అదే చేస్తే కొడుకు కేటీఆర్ రాజకీయ భవిష్యత్ లేకుండా పోతుంది. ఎందుకంటే పార్టీ నిర్మాణం జరిగి.. గత పదేళ్లు అధికారంలో ఉండి చక్రం తిప్పిన కెపాసిటీ కలిగి ఉండి, ఇప్పుడు ఏకంగా మొదటికే చేతులెత్తేయడం అంటే భవిష్యత్ ఏమీ ఉండదు. ఎందుకంటే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. బలం పుంజుకుంది. ఇంకోవైపు చూస్తే రాష్ట్రంలో బీఆర్ఎస్ స్పేస్ ను బీజేపీ ఆక్రమిస్తూ వస్తోంది. ఇక పూర్తిస్థాయిలో కేసీఆర్ చేతులెత్తేసినా.. కూతురి కోసం పార్టీని ప్రత్యక్షంగా, పరోక్షంగా విలీనానికి సిద్ధపడ్డా ఇక అంతా జరిగిపోతుంది. అందుకే ఈ కథ చాలా దూరం వెళ్తోంది.నిజానికి కేసీఆర్ ను అపర చాణక్యుడిగా ఇన్నాళ్లూ ఆ పార్టీ నేతలు చెప్పుకున్నారు. ఇప్పుడు ఆ అపర చాణక్యం అంతా బయటకు తీసుకురావాల్సిన సిచ్యువేషన్.

## ఈ నెల 23 నుంచి శాసనసభ సమావేశాలు..



**హైదరాబాద్ :** శాసనసభ, మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 23న ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం కానుంది. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది కాంగ్రెస్ ప్రభుత్వం. పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్‌ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏయే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు అధికారులు.

## రైతుబంధు నిధులనే దారి మళ్లించి రుణమాఫీ చేశారు

-మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. 40 లక్షలకు పైగా రైతులు రూ.1 లక్ష రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేశారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ ప్రభుత్వం, రుణమాఫీతో పోలిస్తే పావువంతు రైతులకే అర్హత కల్పించారన్నారు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం లక్ష లోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని, దీంతో 35 లక్షల మంది వరకు రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. 2018లో 37 లక్షల మందికి 19 వేల కోట్లకు పైగా మాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని, అర్హులైన వారందరికీ రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మరో ప్లాన్‌లో బీజేపీ నేతలు

-మొదటిపేజీ తరువాయి




పిలిచినా ఎవరూ రారని సైలెంట్ గా ఉంటున్నారా లేకపోతే కీలక నేతలకు కేంద్ర మంత్రి పదవులు రావడం. ఇతర నేతలకు రాష్ట్ర స్థాయిలో చేరికలకు ప్రయత్నించే బాధ్యతలు కూడా ఇవ్వకపోవడంతో ప్రయత్నించడం లేదా అన్నది సస్పెన్స్ గా మారింది. అయితే తెలంగాణ రాజకీయ పరిణామాల పట్ల పూర్తి స్పష్టతతో ఉన్న బీజేపీ కేంద్ర పార్టీ పెద్దలు.. ఎలాంటి దూకుడు అవసరం లేదని చెప్పినట్లుగా తెలుస్తోంది. పార్టీలో చేరికలపై పెద్దగా దృష్టి పెట్టాల్సిన అవసరం లేదని సంకేతాలు ఇచ్చిందంటున్నారు. ఎందుకని ?భారత రాష్ట్ర సమితిలో ఇప్పుడు ఎవరు ఎప్పుడు పార్టీ వీడిపోతారోనన్న టెన్షన్ ఉంది. అలాగే కాంగ్రెస్ పార్టీలో ఎవరు ఎప్పుడు వచ్చి చేరిపోతానన్న టెన్షన్ ఉంది. అక్కడ వెళ్లిపోతారని బాధ అయితే ఇక్కడ చేరుతారన్న బాధ కూడా ఉంది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో మీటింగ్ పెట్టి పార్టీ నేతలకు భరోసా ఇస్తున్నారు. భవిష్యత్ మనదేనని చెబుతున్నారు. కానీ ఆ సమావేసాలకు వెళ్లిన వారు కూడా పార్టీ మారిపోవడానికి దారులు వెదుక్కుంటున్నారు. ఎమ్మెల్సీలు కూడా అదే చేస్తున్నారు. అయితే ఇక్కడ ట్విస్టేమిటంటే ఒక్కరంటే ఒక్క ఎమ్మెల్యే రానీ ఎమ్మెల్సీ కానీ బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న బీజేపీ వైపు చూడటం లేదు. అంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారు. కాంగ్రెస్ కు తెలంగాణలో పవర్ ఉండవచ్చు కానీ.. బీజేపీకి కేంద్రంలో పవర్ ఉంది. అయినా బీజేపీ వైపు చూడటం లేదు. ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు బీజేపీ కూడా ఆసక్తి చూపిస్తుంది. అందులో సందేహం ఉండదు. ఎమ్మెల్యేల చేరిక అంటే పార్టీకి బలమే. ఎమ్మెల్యేతో పాటు క్యాడర్ కూడా వస్తుంది. బీజేపీకి ఇప్పుడు ద్వితీయ శ్రేణి నేతల బలం అవసరం. కానీ అవకాశం దొరికినా ... మొత్తం ఎమ్మెల్యేలను కాంగ్రెస్ కు వదిలేస్తోంది కానీ.. తమ పార్టీలో చేర్చునేందుకు మాత్రం ప్రయత్నించడం లేదు. పార్టీలో చేరుతామని వస్తే బీజేపీ ఎవరినైనా చేర్చుకుంటుందేమో కానీ.. కాంగ్రెస్ తరహాలో ప్రయత్నాలు మాత్రం చేయడం లేదు. చేరుతామని వచ్చే వారి విషయంలో మాత్రం ముందుకెళ్లాలని అనుకుంటున్నారు. కానీ రాజీనామాలు చేయాలని షరతు పెడతామని బండి సంజయ్ ప్రకటించారు మరో వైపు తెలంగాణ బీజేపీలో ఓ కీలక నేత కాంగ్రెస్ లోకి పోయేవారిని ఆపేందు . బీజేపీలోకి రావాలని లేకపోతే బీఆర్ఎస్ లోనే ఉండాలని హెచ్చరికలు చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. కానీ ఎమ్మెల్యేలు మాత్రం భయపడటం లేదు. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ ప్రయోగిస్తే ఒకరిద్దరు ఎమ్మెల్యేలతో సరి పెట్టుకోరు భారీ స్థాయిలో చేయాలనుకుంటారు. అయితే తెలంగాణలో గతంలో చేసిన ప్రయత్నాలు పూర్తి స్థాయిలో బెడిసికొట్టడంతో ఈ సారి పెద్దగా ఆసక్తి చూపించడం లేదని తెలుస్తోంది. ఎదురు దెబ్బలు తినడం కన్నా.. జరుగుతున్న రాజకీయాన్ని చూసి సరైన సమయంలో ఎంటర్ అవ్వాలని అనుకుంటూ ఉండవచ్చు. అందుకే కేంద్ర పెద్దలు కూడా పెద్దగా ప్రయత్నించవద్దని సంకేతాలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. బీజేపీ సైలెంట్ గా ఉండటానికి మరో కారణం కూడా ఉందని అ?కోవచ్చు. ఎంత మంది బీఆర్ఎస్ లో చేరినా అది బీజేపీకే లాభం. ఎందుకంటే బీఆర్ఎస్ ఎంత బలహీనం అయితే... బీజేపీకి అంత లాభం అని రాజకీయం తెలిసిన వారికి ఎవరికైనా అర్థం అవుతుంది. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో ఈ విషయం నిరూపించింది. బీజేపీ బలహీన పడిన ప్రతి చోటా ఆ పార్టీ డిపాజిట్లు కోల్పోయిన ప్రతీ చోటా బీజేపీ గెలిచింది. అందుకే బీఆర్ఎస్ ను ఫినిష్ చేసే బాధ్యత రేవంత్ రెడ్డి తీసుకుంటే మాకు అంత కంటే ఎక్కువ ఏమి కావాలన్న అభిప్రాయంలో ఉన్నట్లుగా కనిపిస్తోంది. దరి దాపుల్లో ఎన్నికలు లేవు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించినా బీజేపీ చేయగలిగింది చేస్తుంది. అందులో ఎలాంటి ఫలితాలు వచ్చినా అవి వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై ఎలాంటి ప్రభావం చూపవని ఇప్పటికే రికార్డులు చెబుతున్నాయి. అందుకే కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ ను ఫినిష్ చేసే బాధ్యత తీసుకుంటే.. పరోక్షంగా ఏమైనా సాయం చేసేందుకైనా రెడీగా ఉంటుంది కానీ అడ్డుకునే అవకాశాలు మాత్రం ఉండవని అనుకోవచ్చు. బీజేపీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరకపోవడానికి బీఆర్ఎస్ వైపు నుంచి పెద్దగా ఆసక్తి చూపించకపోవడానికి మరో కారణం కూడా ఉందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. అదే కేసీఆర్ కొన్నాళ్ల తర్వాతైనా బీజేపీతో కలుస్తారన్న నమ్మకం. కేసీఆర్ ఇప్పటికే ప్లాన్ బీ రెడీ చేసుకున్నారని అది బీజేపీ పంచన చేరడమేనని జోరుగా ప్రచారం జరుగుతోంది. అదే నిజం అయ్యే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఇప్పుడు బీజేపీలో చేరినా ప్రాబ్లమేనని ఎమ్మెల్యేలు భావిస్తూ ఉండవచ్చు. అదే కారణంగా ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్ని చేర్చుకుని ప్రయోజనం ఏమిటని వారు కూడా అనుకుంటూ ఉండవచ్చు. మొత్తంగా బీజేపీ బిందాస్ రాజకీయం చేస్తుందని అనుకోవచ్చు. తెలంగాణలో ప్రస్తుతం ఏ సమస్యలూ లేని పార్టీ బీజేపీనే. కాంగ్రెస్ , బీఆర్ఎస్ యుద్ధంలో ఎవరు బలహీనపడిపోతే.. వారి బలం తమకే దక్కుతుందని బీజేపీకి అర్థమైపోయింది.

# మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలి





**– నీలం మధు ముదిరాజ్**

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** జిల్లాలోని జిన్నారం మండలంలోని సోలక్పల్లి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు రుణమాఫీ ప్రారంభించారని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా జిన్నారం మండలం సోలక్పల్లి రైతు వేదికలో సంబరాలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రైతు రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఏడుపాయల దుర్గమ్మ పై ఒట్టు పెట్టి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు రుణమాఫీ పక్కాగా అమలు చేశామని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి, సంక్షేమాని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీలో అందరిని కలుపుకుని వెళతామన్నారు అలాగే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, గాలి అనిల్ కుమార్ గార్లను కలుపుకుని పోతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో గాలి అనిల్ కుమార్,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండలా ధ్యక్షులు వడ్డె కృష్ణ, కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, విజయ్ కుమార్, ప్రభాకర్,మహేష్,శ్రీనివాస్, మాణిక్ రావు, వెంకటేశ్, శ్రీశైలం,భాస్కర్,మల్లేష్, మంగంపేట్ గణేష్, నీలం సత్యా నారాయణ,మల్లేష్, స్థానిక నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి, చైర్మన్ లను కలిసిన పీటర్ నాయక్

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ కార్పొరేట్ కో – ఆపరేటివ్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ లను గురువారం హైదరాబాదులో నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సీనియర్ ప్రెసిడెంట్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురు పీటర్ నాయక్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. అనంతరం పీటర్ నాయక్ ను శాలువాతో సత్కరించారు.



# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

**వాస్తవ నేస్తం,హుజురాబాద్:** పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా సమీపాన గల చిరు వ్యాపారస్తులకు చెందిన అనేక పళ్ళ దుకాణాలు, మెకానిక్ షాపులు, కొబ్బరి బొండాల దుకాణం,చెప్పుల షాపు వంటి వివిధ రకాల షెడ్లు సోమవారం అర్ధరాత్రి అగ్నికి ఆహుతి అయిన విషయం విధితమే. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న సామాజికవేత్త జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్, రాజకీయ విశ్లేషకులు సబ్బని వెంకట్ బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం 31 మంది బాధితులు ఉండగా ఒక్కొక్కరికి 5000 చొప్పున లక్ష యాభై ఐదు వేల రూపాయలను వెంకట్ వ్యక్తిగతంగా అందించి పట్టణ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన ప్రాంతంలో బాధితులతో పాటు పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలను ఉద్దేశించి వెంకట్ మాట్లాడుతూ.... ఇలాంటి అనుకోని సంఘటనలు జరిగి పేదలు రోడ్డున పడిన సందర్భాలు ఎదురైనప్పుడు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి చేతనైనంత ఆర్థిక సహాయం అందించడం ద్వారా మానవతను చాటుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రభుత్వం నష్టపోయిన బాధితులకు ఒక్కొక్కరికి లక్ష



రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించాలని ఎప్పటి మాదిరిగా బాధితులు తమ వ్యాపారం కొనసాగించుకునేందుకు పునరావాస చర్యలు కూడా తీసుకోవాలని సబ్బని వెంకట్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సారాయి పోయో.. గంజాయి వచ్చే

**హైదరాబాద్ :** దూల్‌పేట్ అంటే హైదరాబాద్‌లో తెలియని వారుండరు. కళా నైపుణ్యాలతోపాటు సారాయి తయారీగా కొంత కాలం విరాజిల్లింది. సారాయిని తెలంగాణలో లేకుండా ఎక్సైజ్ శాఖ చేసింది. ఇప్పుడు దూల్‌పేట్ అంటే గంజాయికి పెట్టింది పేరుగా మారింది. నాడు సారాయిని తుదిమిట్టిని ఎక్సైజ్‌శాఖ.. ఇప్పుడు దూల్‌పేట్‌లో గంజాయి అనవాళ్లు లేకుండాచేయడానికి అడుగులు కదుపుతోంది. హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ ప్రాంతంగా చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ మేరకు ఎక్సైజ్‌శాఖ, ఎన్‌ఫోర్స్ మెంట్, ఎస్టీఎఫ్, డీటీఎఫ్ ఎక్సైజ్ పోలీసులు రెండు నెలల నుంచి నిరంతరం దాడులు నిర్వహిస్తున్నారు.నిజాం కాలంలో ఉత్తర ప్రదేశ్ నుంచి జీవనోపాధికి హైదరాబాద్‌కు వలస వచ్చారు.ఈ కుటుంబాల జీవనోపాదికి అనాటి నిజాం ప్రభువు పూర్తిగా సహకరించారు. ఉత్తర ప్రదేశ్ నుంచి వలస వచ్చిన లోదా సామాజిక వర్గీయులే దూళిపేట నివాసులు. సహసానికి ప్రతీకగా, కళానైపుణ్యానికి వేదికగా, జవనోపాదియే పరమావధిగా దూల్‌పేటలో దశాబ్దాలుగా జీవిస్తున్న ఉత్తరాధిల జీవన విధానం, భక్తిభావం చూస్తే అందరిని ఇట్టే అకట్టుకుంటారు. సకల దేవతల అధిపతి, పరమపూజ్యుడైన గణేష్ వినాయకుడి విగ్రహాల తయారీ దూల్‌పేటలో ప్రధాన ఉపాధి. వినాయకుడితోపాటు అమ్మవారు, ఇతర దేవత విగ్రహాలు తయారీకి దూల్‌పేట ప్రసిద్ది. విగ్రహాలతోపాటు రాఖీలు, పతంగులు తయారు చేయడంతో పాటు అన్ని రకాలు కులవృతులకు పనులు చేస్తు జీవిస్తు ఉంటారు. దూల్‌పేట ప్రాంతంలో ఐదు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడు లక్షల మేర జనాభా ఉంటుంది. భక్తి భావంలో జీవించే లోదా ప్రజల్లోకి ఒకప్పుడు సారాయి, ఇప్పుడు గంజాయి పట్టి పీడిస్తున్నాయిధూల్‌పేట్ జీవించే వారు ఎక్కువగా సామాన్య, మధ్యతరగతి ప్రజలే. రెక్కాడితేకాని డొక్కాడని పరిస్థితులు. ఉదయం నుంచి సాయంత్రం కష్టపడి శ్రమకు ఉపశమనంగా మద్యానికి బదులు ఒకప్పుడు నాటుసారా, ఇప్పుడు గంజాయిని అలవాటు చేసుకున్నారు. నార్కోటిక్ డ్రగ్‌గా ఉన్న గంజాయిని వాడకం వల్ల యువత,నుంచి పెద్ద వారి వరకు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. గంజాయి నుంచి ధూల్‌పేట వాసులను రక్షించడానికి ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డిలు ప్రత్యేక దాడులు నిర్వహించాలని అదేశించారు. ఈ మేరకు రెండు నెలల నుంచి ఎక్సైజ్ శాఖ పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్, స్టేట్ టాస్క్‌ఫోర్స్, డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్ బృందాలు ఇంటింటి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 13న ఎక్సైజ్ శాఖ 8 బృందాలతో 120 మంది సిబ్బంది కలిసి ఇంటింటి సోదాలు నిర్వహించారు. గంజాయి పట్టుబడక పోయిన గంజాయి అమ్మకందార్లు, కొనుగోలుదారుల ప్రాంతాల్లోని కొందరిని గుర్తించి దాడులు నిర్వహించారు. కొందరు గంజాయి బాధితులను పట్టుకొని విచారించారు. మరో మూడు రోజుల పాటు ధూల్‌పేటలోని ఎక్సైజ్ పోలీస్ పరిధిలో గంజాయిని వినియోగిస్తున్న యువతకు, వారి తల్లిదండ్రులకు గంజాయి వల్ల కలిగే నష్టాలు, కొత్తగా వచ్చిన చట్టాల వల్ల కలిగే నష్టాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎక్సైజ్ పోలీసులు మూకుమ్మడి దాడులు నిర్వహిస్తు ఉండడంతో చాల మంది అమ్మకం దారులు, రవాణ నిందితులు, వినియోగదారుల్లో గుబులు చోటు చేసుకుంది. ఈ దాడుల్లో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్లు ఖురేషి,శాస్త్రీతోపాటు అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, ఏఈఎస్‌లు శ్రీనివాసరావు, సౌజన్య, ధూల్‌పేట్ సీఐ ముధుబాబుతోపాటు 120పైగా సిబ్బంది 37 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ హెడ్ అంజీరెడ్డి అధ్వర్యంలో ఐదు టీమ్‌లతో 50 మందిపైగా ఎస్టీఎఫ్, డీటీఎఫ్, ఎన్‌ఫోర్స్ యంత్రాంగం కలిసి మళ్లీ దాడులు నిర్వహించారు. బుధవారం రాత్రి 11 గంటల వరకు దాడులు నిర్వహించి 2 కేజీల గంజాయిని పట్టుకొని ఇద్దరిని అరెస్టు చేశారు.ధూల్‌పేటలో గంజాయి అమ్మకాలు, రవాణ, వినియోగం అంతం అయ్యేవరకు నిరంతర దాడులు నిర్వహంచడానికి ఎక్సైజ్‌శాఖ ప్రణాళికలు తయారు చేశారు.కేంద్రం తీసుకవచ్చిన కొత్త చట్టాలు, తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్, గంజాయిని లేకుండా చేయాలనే లక్ష్యానికి ధూల్‌పేట్ ప్రజలు పూర్తిగా సహకరించాలి. గతం ఎలా ఉన్నా.. ప్రస్తుతం డ్రగ్స్, గంజాయి అమ్మకాలు, రవాణ, వినియోగాలపై ఎక్సైజ్‌శాఖ గట్టి నిఘా పెట్టింది. ధూల్‌పేట్‌లో గంజాయిని తుది ముట్టించే వరకు దాడులుజరుపుతుంటాం. ఈ విషయంలో ప్రజలు గంజాయి అమ్మకాలు, రవాణ, వినియోగంపై ఎక్సైజ్‌శాఖకు సహకరించాలి.

## సీఎం చిత్రపటానికిక పాలాభిషేకం




**వాస్తవ నేస్తం,కోటగిరి:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేసిన సందర్భంగా నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని కల్లూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటనికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటు సంబురాలు జరుపుకున్నారు. అలాగే రైతులు కాంగ్రెస్ శ్రేణులు బాన సంచాలు పెలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు హన్మంత్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సీచ్ రామ్రెడ్డి, మజి ఎంపీటీసీ వెంకటరెడ్డి, కర్రోలా సాయిలు, కందర్ సాయిలు, మాజీ మండల ఉపాధ్యక్షులు ముప్వ నాగేశ్వర్రావు, శ్రవణ్, సంజీవ్, సచిన్, చరణ్, రాజు, ఉపాధ్యక్షులు పైరుగొండ, నబి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పిఎంజేజేబీవై చెక్కు అందజేత



**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** మండలకేంద్రానికి చెందిన బోదాస్ పాపయ్య మరణించడంతో అతని భార్య బోదాస్ నడిపి రాజు కు ఏర్గట్ల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కరీముల్లా 2 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్బిఐ లో సెవింగ్స్ ఖాతా కలిగి ఉండి,సంవత్సరానికి 436 రూపాయల ప్రీమియం చెల్లిస్తే, ఖాతాదారుడు మరణించినప్పుడు వారి కుటుంబానికి 2 లక్షల భీమా ఉంటుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సర్వీస్ మేనేజర్ ధర్మపురి, ఏరియా బీడీఎం శ్రీధర్, బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ సంబరాలు



**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు గురువారం రూ లక్ష వరకు రుణమాఫీ చేయడంతో రైతులు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహ కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు శివనోళ్ల శివకుమార్ మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధతకు రుణమాఫీ పథకమే నిదర్శనమన్నారు. ఆగస్టు నెలలో రూ 2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలవుతుందన్నారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాల రైతులు ర్యాలీగా వెళ్లి రైతు వేదికలో జరిగిన వీడియోకాన్ఫరెన్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సోమ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగప్రసాద్, డెలిగేట్ గడ్డం జీవన్ రెడ్డి, మండల కిసాన్ ఖేత్ అధ్యక్షుడు ముస్కు మోహన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రేండ్ల రాజారెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంకర క్రషర్లతో ఇబ్బంది పడుతున్న ప్రజలు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలో ఏర్పాటుచేసిన కంకర మిషన్ తో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, క్రషర్ల వల్ల రోజు బ్లాస్టింగ్ చేయడంతో గ్రామంలోకి దుమ్ము ధూళి దట్టమైన పొగ వాసనలతో కమ్ముకపోయి ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని మాజీ వార్డు మెంబర్ శ్రీధర్ యాదవ్ అన్నారు. బ్లాస్టింగ్ జరపడంతో గ్రామంలోని ఇండ్లు బీటలు వారుతున్నాయన్నారు. పిల్లలు వృద్ధులు గర్భిణీ స్త్రీలు అస్తవ్యస్తకు గురయ్య ప్రమాదం ఉందని ఇట్టి ప్రెషర్ మిషన్ పై చర్యలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా మొహర్రం





**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** త్యాగాలకు ప్రతీకగా నిలిచే మొహర్రం వేడుకలను గురువారం వడూర్ గ్రామంలో గా ఘనంగా నిర్వహించారు. గత పదిరోజులుగా గ్రామాల్లోని చావిడిల్లో నెలకొల్పిన పీర్లను గ్రామాల్లోని పురవీధుల గుండా ఊరేగించారు. పేరీలను దర్శించుకోవడానికి పేరీలను దర్శించుకోవడానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com